సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 1 ఏప్రియల్ 2025 పేజీలు 8

# నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు



- జిల్లాలో 2,28,813 పెన్షన్లకు రూ.98.11 కోట్లు విడుదల
- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి
- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2 లో




పాలిక్లినిక్ రోడ్డులో...

# ట్రాఫికర్





- అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- బెంగళూరు భవన్‌లో సగం రోడ్డు ఆక్రమించిన వైనం
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

వివరాలు 2లో...

జిల్ జిల్ సోడా...

# ఆంధ్ర సోడా

- కనుమరుగవుతున్న గోలీ సోడా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేసవికాలం వచ్చేసింది... తాపం పెరిగిపోతుంది గొంతులో చల్లని పానీయం పడితే ప్రాణం లేచి వస్తుంది అదికూడా గోలి సోడా అయితే ఆ మజానే వేరు. సోడా.. అదీ గోలీసోడా.. ఇప్పటికీ ఉందా.. ఇంకా తాగుతున్నారా.. ఏనాటి సంగతి.. అరె, అసలు అదొకటి ఉండేదన్నదే మర్చిపోయామే.. ఇప్పుడెందుకు సడెన్‌గా సీనులోకి వచ్చింది.. ఇలా ప్రశ్నలమీద ప్రశ్నలూ, బోలెడన్ని సందేహాలూ రావడం సహజమే. రకరకాల సాఫ్ట్‌డ్రింకుల పుణ్యమా అని సోడా దాదాపుగా సైడయిపోయిన సంగతి నిజమే కానీ ఇప్పుడు మళ్లీ వస్తోంది.. సరికొత్త బ్రాండ్ ఇమేజ్‌తో, వెరైటీ ఫ్లేవర్స్ తో.గోలీసోడా.. కొందరికి చిన్ననాటి తీపి జ్ఞాపకం. కానీ మరికొందరికి ఇప్పటికీ దాహాన్ని తీర్చే కార్బొనేటెడ్ పానీయం. అవునండీ.. సిటీల్లో కాస్త తగ్గినా నేటికీ చాలా పల్లెల్లో వేసవి దాహాన్ని తీర్చే శీతలపానీయం అంటే గోలీసోడానే. సుమారు ఇరవయ్యేళ్ల క్రితం.. పల్లెల్లో గణగణ... అంటూ వినవచ్చే ఆ గంట చప్పుడు కోసం ఇంటిల్లిపాదీ చెవులు రిక్కించేవారు. మధ్యాహ్న సూరీడు నడినెత్తిమీద నుంచి కాస్త పక్కకు జరిగి మిగతా 7లో...

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయిక రంజాన్



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వివరాలు 8లో

## నేడు సోషల్ పరీక్ష

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు ఆదేశం 2

పులిగడ్డ -పెనుమూడి వారధి సమీపంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్న ఆల్టో కారు
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 216 జాతీయ రహదారి పై పులిగడ్డ-పెనుమూడి సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా తెనాలి చెంచుపేటకు చెందిన సందీప్ కుటుంబంతో కలసి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి కారులో బయలుదేరగా తిరుపతి వైపు వెళుతున్న లారీని పులిగడ్డ వద్ద ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.. ఈ ఘటనలో సందీప్ తండ్రి గిడుగు రవిమోహన్, తల్లి అరుణ, కుమారుడు షణ్ముఖలు 2

(మొదటిపేజీ తరువాయి)

# నేడు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు

**జిల్లాలో 2,28,813 పెన్షన్లకు రూ.98.11 కోట్లు విడుదల**

**పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి**

**క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 31, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సోషల్ పరీక్ష

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు ఆదేశం**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పరీక్షల సంచాలకుల ఆదేశాలతో 2025 పదవతరగతి పరీక్షల ఆఖరి సోషల్ స్టడీస్ పరీక్ష ఏప్రిల్ 1వ తేదీ ఉదయం 9.30 గంటల నుండి 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమములో భాగముగా మార్చి 2025 పబ్లిక్ పరీక్షలకు హాజరగు విద్యార్థినీ విద్యార్థుల కొరకు పరీక్షా కేంద్రాల వద్ద చెత్తబుట్టలను ఏర్పాటు చేస్తున్నట్లు గుడ్లవల్లేరు మండల విద్యశాఖాధికారి జి. జగన్మోహనరావు తెలిపారు. చివరి పరీక్ష రోజు అనగా ఏప్రిల్ 1వ తేదీన పరీక్షా కేంద్ర ప్రాంగణంలో, ప్రాంతం వెలుపల అంటే రోడ్లు, బస్సులు, ఇతర బహిరంగ ప్రదేశాల యందు చిరిగిన కాగితాలను విసిరేయడం వంటివి చేయకుండా విద్యార్థులకు వారి పౌర బాధ్యతలకు తగు సూచనలను చేస్తూ "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగముగా పరిసరాలను పరిశుభ్రముగా ఉండే విధముగా ప్రధానోపాధ్యాయులు, పదవ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో కలసి జిల్లా కలెక్టర్ ఆదేశాలపై తగు చర్యలు చేపట్టినట్లు గుడ్లవల్లేరు మండల విద్యాశాఖాధికారి జి. జగన్మోహనరావు తెలిపారు.

## భారతీయ మార్కెట్లోకి ఒప్పో ఎఫ్29 సిరీస్




**విజయవాడమేజర్ న్యూస్ :** నిజమైన డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్29 సిరీస్‌తో స్మార్ట్‌ఫోన్ మన్నికను, నెట్‌వర్క్ విశ్వసనీయతకు సరికొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. భారతదేశం కోసం తయారు చేసిన, భారతదేశంలో పరీక్షించిన ఎఫ్29 సిరీస్ ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, మిలిటరీ-గ్రేడ్ దృఢత్వం, అత్యుత్తమ కనెక్టివిటీని, శక్తివంతమైన బ్యాటరీ పనితీరును మిళితం చేస్తుంది. ఇవన్నీ రద్దీగా ఉండే నగర వీధుల నుంచి కఠినమైన భూభాగాల వరకు ప్రతి సవాలుకు సిద్ధంగా ఉండే పల్చని, సొగసైన డిజైన్‌లో ప్యాక్ అయి ఉంటాయి. భారతదేశంలోని వైవిధ్యమైన, విలక్షణమైన వాతావరణాలను తట్టుకునేలా వీటిని తయారు చేశారు. ఈనెల 29వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుంచి ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్‌లలో ఎఫ్29 సిరీస్ ఫోన్లు అందుబాటులో ఉంటాయి.

# పాలిక్లినిక్ రోడ్డులో ట్రాఫిక'ర్'





**అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్**

**బెంగళూరు భవన్‌లో సగం రోడ్డు ఆక్రమించిన వైనం**

**పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

విజయవాడ క్రైం, మార్చి 31, మేజర్ న్యూస్ : పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో వెళ్లాలంటేనే నరకం చూస్తున్నారు వాహనదారులు. ఒక వైపు ఆక్రమణలు మరోవైపు హెూటల్స్ వద్ద అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయడంతో ఈ మార్గం ద్వారా వెళ్ళాలంటేనే వాహనదారులు బెంబేళెత్తిపోతున్నారు. తాజాగా పాలిక్లినిక్ రోడ్డులో బెంగళూరు భవన్ వద్ద రోడ్డు సగ భాగం వరకు పార్కింగ్ చేస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. మరోవైపు పోలీసులు సైతం ఈ రోడ్డులో అడ్డగోలు పార్కింగ్ చేసినా పట్టించుకోకపోవడం కొసమెరుపు. బెంగళూరు బవన్ కు కూతవేడు దూరంలోనే పోలీసులు భారీ కేడ్లు పెట్టి ఉదయం బండ్లు చెక్ చేయడం రాత్రుళ్ళు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రాస్తున్న ఇక్కడ రోడ్డుకు సగ భాగం పార్కింగ్ చేసినా చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడంతో స్కూళ్ళ నుంచి తిరుగు ప్రయాణంలో నరకం చూస్తున్నామంటున్నారు.

వాహనదారులు. నో పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలిపితే ఫైన్లు వేసే ట్రాఫిక్ పోలీసులు ఈ ప్రాంతంలో అడ్డగోలుగా వాహనాలు పార్కింగ్ చేస్తున్న పట్టిం చుకోవడం లేదని వాహనదారులు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలని కోరుతున్నారు వాహనదారులు.

# పులిగడ్డ -పెనుమూడి వారధి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం







(మొదటిపేజీ తరువాయి)

అక్కడికక్కడే మృతి చెందారు. సందీప్ కుమార్తె సాత్విక, భార్య పల్లవిలు తీవ్రంగా గాయపడగా వారిని మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతున్న సమయంలో మార్గమధ్యంలోనే తీవ్రంగా గాయపడిన సాత్విక మృతి చెందగా సందీప్ ను, అతని భార్య పల్లవిలను మచిలీపట్నం నుంచి విజయవాడ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

**షాక్ లో సందీప్..** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సందీప్ పూర్తి షాక్‌లోకి వెళ్ళిపోయాడు. తానెవరో ఎక్కడినుంచి వస్తున్నాడో కూడా తొలత చెప్పలేకపోయాడు.. కొద్ది సేపటి తర్వాత తేరుకుని తాను అంబులెన్స్ లో ఎందుకు ఉన్నాను, పిల్లలకు ఏమైంది అంటూ పోలీసులను ప్రశ్నించాడు. అప్పటికే సందీప్ తల్లి, తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందడంతో పోలీసులకు వైద్య సిబ్బందికి ఏమి చెప్పాలో పాలుపోని పరిస్థితి ఎదురైంది.. ఈ క్రమంలోనే తాము మోపిదేవి గుడికి వెళుతున్నామని, మా వాళ్ళు ఏరీ అని సందీప్ మళ్ళీ మళ్ళీ ప్రశ్నిస్తూ ఉండటం చూపరుల కంట తడి పెట్టించింది.



## భారీగా తగ్గిన పంచాయతీ ఆదాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడింది. పంచాయతీ పరిధిలో రోజువారీ ఆసీలు వసూలు చేసుకునేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించగా గతం కంటే 7.23 లక్షల రూపాయలు ఆదాయం తగ్గింది. మార్చి నెలలో పంచాయతీ వార్షిక పాట రెండు పర్యాయములు నిర్వహించగా ఎవ్వరు పాటకు ముందుకు రాకపోవడంతో మూడవసారి సోమవారం ఒక్కొక్కరు ఐదు లక్షల రూపాయలు చొప్పున 11 మంది డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు. గంగు రామానంద వరప్రసాద్ 8.82 లక్షల రూపాయలు సొంతం చేసుకున్నారు. రోజు వారి ఆశీలు పాట గత సంవత్సరం 16.5 లక్షల రూపాయలకు పాడగా ఈ సంవత్సరం 8.82 లక్షల రూపాయలు పాట రావడంతో పంచాయతీకి గతం కంటే 7.23 లక్షల రూపాయలు ఆదాయం తగ్గింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి అనిత, సర్పంచ్ గోరుముచ్చు ఉమ,మాజీ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్ పంచాయతీ సిబ్బంది పాఠ దారులు పాల్గొన్నారు.

## ఎంతో పవిత్రమైనది రంజాన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రంజాన్ ఎంతో పరమ పవిత్ర పండగని ముస్లిం సోదరులు అన్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని సోమవారం ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ముగించి షాదీ ఖానా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ధనికునికి కూడా ఆకలి బాధ తెలియపరచడం కోసం అల్లాహో ఆదేశించారు అని చెప్పారు. నెలరోజులపాటు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పవిత్రముగా ఉపవాస దీక్ష చేస్తారని ఆహారాన్ని మానేసి మింగకుండా 14 గంటల పాటు ఉపవాసం ఉంటారన్నారు. రంజాన్ అనంతరం కూడా అదే పవిత్రతతో జీవితాన్ని కొనసాగించమని చెప్పిన సారాంశమే రంజాన్ పండుగ అన్నారు. ఇరుగుపొరుగు వారికి కుల మతాల అతీతంగా నిరుపేద కుటుంబాల వారిని ఆదుకోటమే ఈ రంజాన్ పండుగ యొక్క సారాంశం అన్నారు ముస్లిం సోదరులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా నమాజ్ చేసి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఈ కార్యక్రమంలో జమియా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దె సరస్వతి భౌతిక కాయానికి నివాళులర్పించిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు





**కంచికచర్ల మార్చి 31 మేజర్ న్యూస్ :** స్థానిక మాజీ సర్పంచ్ గద్దె సరస్వతి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, గ్రామాభివృద్ధికి తెలుగుదేశం పార్టీకి ఆమె ఎనలేని కృషి చేశారని పలువురు శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కొనియాడారు. కంచిక చర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు గద్దె హరిబాబు, దివంగత గద్దె ప్రసాద్ తల్లి, స్థానిక మాజీ సర్పంచ్ గద్దే సరస్వతి (పెద్దమ్మాయి) పార్థివ దేహాన్ని సోమవారం విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి నెట్టెం రఘురాం, పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సర్పంచిగా గ్రామ అభివృద్ధికి, పంచాయితీ ఆర్థిక పరిపుష్టికి ఎంతో ఎంతో సేవ చేయడంతోపాటు, తెలు గుదేశం పార్టీ పురోగతికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆమె మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను సరస్వతి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కంచికచర్ల మాజీ ఎంపీపీ మల్లెల పుల్లయ్య బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, శ్రీరాం సాయిప్రసాద్, మాజీ యాడ్ చైర్మన్ కాలవ పెద్దబాబు తదితరులు సరస్వతి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





# త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 ప్రకటనను స్వాగతిస్తోన్న ప్రపంచంలోనే నంబర్ 1 సహకార సంస్థ ఇఫ్కో

**విజయవాడ, మార్చి 31, మేజర్ న్యూస్ :** త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు, 2025ను లోక్‌సభలో ప్రవేశ పెట్టటాన్ని, మార్చి 26, 2025న దిగువ సభ దానిని ఆమోదించడాన్ని ఇఫ్కో స్వాగతించింది. ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టిన, సహకార, హెూం వ్యవహారాల మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత, నేడు దేశం తన మొదటి సహకార విశ్వవిద్యాలయాన్ని పొందుతోందని అన్నారు. ఈ బిల్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనుందని, స్వయం ఉపాధి, చిరు వ్యాపార వేత్తలతో కూడిన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తుందని, సామాజిక సమ్మిళితత్వాన్ని పెంచుతుందని, ఆవిష్కరణ, పరిశోధనలలో కొత్త ప్రమాణాలను నిర్దేశించే అవకాశాలను పెంచుతుందని ఆయన అన్నారు. ఒక విధంగా, సహకార స్ఫూర్తితో ప్రేరణ పొందిన, ఆధునిక విద్యతో సన్నద్ధమైన కొత్త సహకార నాయకత్వాన్ని మొత్తం దేశం పొందుతుందని ఆయన అన్నారు. ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అవస్థి మాట్లాడుతూ, "త్రిభువన్ కోఆపరేటివ్ యూనివర్సిటీ బిల్లు 2025ని నేను స్వాగతిస్తున్నాను, ఇది సహకార సంస్థల మార్గదర్శక అభివృద్ధికి ఒక చారిత్రాత్మక ముందడుగు. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో కొత్త విప్లవాన్ని తీసుకురానుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గౌరవనీయ హెూం, సహకార మంత్రి అమిత్ షా యొక్క ఈ ప్రశంసనీయమైన చర్యను నేను స్వాగతిస్తున్నాను. ఇది భారత వ్యవసాయం, రైతులు, గ్రామీణాభివృద్ధికి చాలా పెద్ద అడుగు. ఇది మన గ్రామాలను మరింత బలోపేతం చేస్తుంది" అని అన్నారు. దేశవ్యాప్తంగా నిర్దిష్టమైన రంగాలవారీ పాఠశాలల ఏర్పాటు ఎరువుల సహకార సంస్థలకు, ముఖ్యంగా ఇఫ్కోకు సహాయపడనుందని, ఇది ఎరువుల సహకార నిర్వహణ, మార్కెటింగ్ రంగంలో కొత్త తరం నిపుణులతో సహకార సంస్థలకు శక్తిని ఇస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే ఉన్న సహకార సంస్థల ఉద్యోగులకు స్వల్పకాలిక కోర్సులు ఒక గేమ్-ఛేంజర్ కానున్నాయి, ఈ స్థాయిలో ఎప్పుడూ వేయని ముందడుగు ఇదన్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉద్యోగులు, కోఆపరేటర్లకు శిక్షణ ఇస్తుంది, తద్వారా వారు సమర్థవంతంగా సమాజానికి గొప్ప ఆస్తిగా ఉంటారని అభిప్రాయ పడ్డారు. ఈ చర్య పట్ల తన సంతోషం వ్యక్తం చేసిన, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని మాట్లాడుతూ సహకార సంస్థల కోసం సహకార సంఘాలు నిర్వహించే వ్యవస్థ కింద సహకార నాయకత్వం యొక్క తదుపరి తరం కోసం బీజాలు వేయబడతాయి, సంరక్షించబడతాయి అని ఈ దశ నిర్ధారిస్తుందన్నారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో మొట్ట మొదటి కేంద్ర సహకార మంత్రి అమిత్ షా 'సహకార్ సే సమృద్ధి' నినాదంతో అవిశ్రాంతంగా పనిచేస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇది రాబోయే సంవత్సరాల్లో సహకార రంగం అభివృద్ధిని నిర్ధారించే చారిత్రాత్మక అడుగు అని ఆయన అన్నారు. సహకార రంగం అభివృద్ధి, విస్తరణ దృష్ట్యా, శిక్షణ పొందిన మానవ వనరులు అవసరం . త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయం ఈ అవసరాన్ని తీర్చడానికి కృషి చేయనుంది. సహకార విశ్వవిద్యాలయం ఏర్పడిన తర్వాత, దాని డిప్లొమా, డిగ్రీ హెూల్డర్లకు ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ విశ్వవిద్యాలయం ద్వారా, దేశీయ, ప్రపంచ వేల్యూ చైన్ కు పెద్ద ఎత్తున సహకారం అందించబడనుంది. వృత్తిపరమైన నిర్వహణ స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ విశ్వవిద్యాలయం నుండి నూతన యుగ సహకార సంస్కృతి కూడా ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా సహకార సంస్థలతో సంప్రదించి సహకార మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఈ విశ్వవిద్యాలయానికి ప్రామాణిక పాఠ్యాంశాలను అభివృద్ధి చేస్తారు. సహకార మార్కెటింగ్‌లో ప్రత్యేక కోర్సుల ద్వారా సహకార సంస్థల వృత్తిపరమైన నిర్వహణ సహకార సంస్థలు తమ ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో మార్కెట్ చేయడానికి వీలు కల్పిస్తుంది, ఇది చివరికి 'స్థానికం నుండి ప్రపంచానికి' అనే స్ఫూర్తితో సహకార రంగం యొక్క మొత్తం ఉత్పత్తి, ఆదాయాన్ని మెరుగుపరుస్తుంది. సహకార సూత్రాలు, సహకార కార్యకలాపాలు విస్తరించబడతాయి. సహకార రంగం కొత్త సాంకేతిక పరిజ్ఞానం నుండి ప్రయోజనం పొందుతుంది, సహకార రంగం ద్వారా చేరుకోబడని అనేక మంది ప్రజలను చేరుకుంటుంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత దేశంలోనే సహకార రంగానికి అంకితమైన తొలి విశ్వవిద్యాలయం నిర్మించబడుతుందని, ప్రతి సంవత్సరం దాదాపు 8 లక్షల మంది అభ్యర్థులకు గ్రాడ్యుయేషన్, డిగ్రీ లేదా సర్టిఫికెట్‌తో డిప్లొమా చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని, సహకార ఉద్యమంలో కొత్త రక్తం ప్రవహించడానికి ఇది తోడ్పడనుందని కేంద్ర సహకార మంత్రి అన్నారు. ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ డైరెక్టర్ జనరల్ జెరోయిన్ డగ్లస్ వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ, ఇది భారత సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాకుండా విజ్ఞాన మార్పిడి, శిక్షణా కార్యక్రమాల ద్వారా ఈ దశ ప్రపంచ సహకార ఉద్యమంలో ఒక మూలస్తంభంగా పనిచేస్తుంది, దాని బలాన్ని పెంచుతుందన్నారు. ఈ సంవత్సరం అంటే 2025ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన వేళ, ఈ ప్రకటన చేసినందుకు ఆయన భారత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుడివాడలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు





**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడలో సోమవారం ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అన్ని మసీదులు భక్తులతో కిటకిటలాడాయి. రంజాన్ ప్రార్థనల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. స్థానిక మియాఖాన్, నూర్, గుల్జార్ చౌక్, మసీద్- ఏ- మెహ్మామదీయ, షాహీ మసీద్, మల్లాయిపాలెంలోని మసీద్- ఏ-మెహ్మామద్దీయ, షాహి మసీద్, కొత్త మల్లాయిపాలెం, ఆటోనగర్లోని మసీదుల్లో మత గురువులు పవిత్ర ఖురాన్ సందేశాన్ని ప్రవచించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసం ప్రపంచంలోని ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని మైనార్టీ పెద్దలు పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు చేస్తూ, జకాత్, ఫిత్రాల పేరుతో దానధర్మాలు చేసే ముస్లిం సోదరులు ప్రపంచవ్యాప్తంగా నేడు రంజాన్ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు .





## రంజాన్ సకల శుభాలను ప్రజలందరికీ అందించాలి

### మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



**నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అని డాక్టర్ మొండితోక జగన్మోహనరావు తెలిపారు. పట్టణంలోని ఈద్గా, పెద్ద మజిద్, చందర్లపాడు మజీద్ లలో ప్రత్యేక నమాజ్ కార్యక్రమం లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు. రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే "ఇస్లాం" ఉద్దేశ్య మన్నారు. దుష్టచింతల్ని, దురాగతాన్ని, కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందనీ, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత, గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 31 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం వేమవరం కొండలమ్మ తల్లి గుడి దగ్గర సోమవారం జరిగిన కొమ్ము అశోక్ కుమారుడి అన్నప్రాసన వేడుకలలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామానికి చెందిన కొమ్ము అశోక్ తన కుమారుని అన్నప్రాసన వేడుకలకు ఎమ్మెల్యే ను ఆహ్వానించగా ఆయన హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారామ కల్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయండి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** శ్రీ సీతారామ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, 2వ భద్రాద్రి అయిన మోటూరులోని శ్రీ సీతారామ స్వామి వారి తిరుక్కళ్యాణం ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి దీవెనలు పొందలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఉత్సవ కమిటీ సభ్యులు డిటిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్లతో కలసి టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకల ఏప్రిల్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు దేవస్థానంలో స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయన్నారు. 6వ తేదీన జరిగే శ్రీరామనవమి పర్వదిన వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. శ్రీ సీతారామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, దేవస్థానం కమిటీ సభ్యులు ఆనందాసు వెంకటరమయ్యానాయుడు, మానేపల్లి సురేష్, గంట వంశీ, గంగణపల్లి రాజ్యలక్ష్మి, యార్లగడ్డ నాగమణి, కోడూరు సుధారాణి, గురువెల్లి సంతోషిని, పంతగాని స్వాతి, గంట చైతన్య పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సత్య జన్మదిన వేడుకలు



**పామర్రు, మార్చి 31 మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పట్ల నిరంతరం ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తన కలంతో ప్రతి నిత్యం ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి సీనియర్ పాత్రికేయులు తాడిశెట్టి సత్యనారాయణ (సత్య) అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పామర్రు పట్టణంలోని, పద్మిని, డ్రీమ్స్ స్టూడియోలలో సోమవారం సత్య జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించారు. జనసేన పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. మిత్రులు పెను మాల లక్ష్మణరావు సుధాకర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నామన్నా అని వెళ్లే వారికీ కొండంత అండగా నిలిచే వ్యక్తి సత్య అని పేర్కొన్నారు. అనంతరం సత్యను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎంతో అభిమానంతో నన్ను సత్కరించడం, ఆప్యాయత అనురాగాలు పంచటం తాను మరువలేనని సత్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టి.జస్వంత్ నాగ్, పూర్ణేష్, ఎ.విజయ్, దాసరి శ్రవణ్, రాము, కమ్మిలి నాగ అనిల్ కుమార్, టిడిపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కేదరాశిపల్లి శ్రీను, దినేష్, రావూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేదలకు బిర్యానీలు పంపిణీ...** సత్యా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన మిత్ర బృందం, ఓంకార్ డెవలపర్స్ అధినేత తాడిశెట్టి నాగబాబు, కలకొండ అంజిబాబు, మధు, చింతల పూడి నాగరాజు, శివకృష్ణ, పసుపులేటి నాగస్వామి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహారపొట్లాల ను పంపిణీ చేయించారు. అలాగే పలువురు రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర, జిల్లాస్థాయి ముఖ్యమాజీ అధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల అధినేతలు సిబ్బంది సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ వివిధ విభాగాల్లో రాజేష్ మిక్కిలి శరభయ్య పెండెం రాజేంద్ర ఎంపిక





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం వైసిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్ ని కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు, ఏబీఎమ్ పేట యూత్ ఆధ్వర్యంలో సందీపము రాజేష్ కలిసి వారిని మైలవరం నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, జోగి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సందీపము రాజేష్ మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని రాబోయే రోజుల్లో నియోజవ ర్గంలో జోగి రమేష్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి సమస్యపై పోరాడుతామని వారు తెలియజేయడం జరిగింది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిక్కిలి శరభయ్య నియమితులు కాగా జి కొండూరు మండలానికి చెందిన రాజేంద్రప్రసాద్ కార్యనిర్వహకార్యదర్శిగా ఎంపిక కావడం తమకు ఆనందంగా ఉందని తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి జోగి రమేష్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం జోగి రమేష్ కూడా వారికి శాలువా కప్పి వారిని సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగి రాము రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు పలు మండలాల పార్టీ నాయకులు, యూత్ సందీపాము రాజేష్ ని అభినందించడం జరిగింది.

# సమాజంలో సాహిత్యం అంతర్భాగం

### డిప్యూటి తహసీల్దార్ రామశివ



**గుడివాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో సాహిత్యం అంతర్భాగమని డిప్యూటి తహసీల్దార్ కె.రామశివ అన్నారు. స్థానిక ఎన్జీఓ హెరీమ్లో భారతీ సమితి అధ్యక్షా, కార్యదర్శులు డిఆర్బి ప్రసాద్, మోకా మాధవరావుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రపాక పాతశాల తెలుగు ఉపాధ్యాయురాలు పద్యకవి శిరోమణి పి.వి.ఎన్.వి రాజకుమారి రచించిన వాణీ శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ రామశివ మాట్లాడుతూ సాహిత్యంలో వాస్తవం లేదా ఊహాజనితం, వర్ణన, అశువు ఉండవచ్చు అని అవి సమాజ హితానికి మేలు చేసే దిశగా అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. తోలుత డా. కొడాలి సోమసుందరరావు పంచాంగ శ్రవణం నిర్వహించారు. వాణీ శతకాన్ని రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వి.వి రాఘవాచారి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, ఎండిఓ వి.వై విష్ణుప్రసాద్, ఎన్జీజివో సెక్రటరీ జి. రాజేంద్రప్రసాద్, సయ్యద్ గఫార్, పోలుకొండ నాగభూషణం, కె. రమణబాబు, వంగా శ్రీనివాస్, ఎంఎస్వీ సత్యనారాయణబాబు, మట్టా రాజా, పివి సత్యనారాయణ, నరహరశెట్టి ప్రసాద్, మహిళా వాకర్స్ నాయకురాలు జె.వి.వి కుమారి, జి.మలియాద్రి, హెచ్ ఆర్.చంద్రం, పాలపర్తి కిషోర్, జన్ను చిరంజీవిరావు, పి.అనిల్కుమార్, ఆశూరి శ్రీనివాస్, ముళ్ళపూడి శ్రీనివాస్, మాటూరి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## న్యాయసేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

### యూనివర్సిటీ టాపర్ తాతినేని దీపిక

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** న్యాయసేవలు ప్రజలకు మరింత చేరువ కావాలనేది తన ధ్యేయమని యూనివర్సిటీ టాపర్ తాతినేని దీపిక అన్నారు. ఇటీవల విజయవాడలోని సిద్ధార్థ న్యాయకళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవం, కళాశాల 39వ వార్షికోత్సవం సందర్భంగా 2023-2024 లా డిగ్రీ అత్యధిక ప్రతిభ కనబరచి యూనివర్సిటీ టాపర్ గా ఎంపికైన తాతినేని దీపికకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయ సూర్య చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసాపత్రంను అందుకున్నారు. కృష్ణాజిల్లా ముద్దుబిడ్డకు ఇంతటి గౌరవం దక్కడం తమందరికి గర్వకారణంగా మారిందని జిల్లా ప్రజలు చెబుతున్నారు. కేవలం లా డిగ్రీ తో వచ్చిన ప్రశంసలకే పరిమితం కాకుండా మాస్టర్ లా ను సైతం అభ్యసిస్తూ, వివిధ పోటీ పరీక్షల ద్వారా ఉన్నత స్థానాలు పొందేందుకు పోటీ పడుతూ యువ విద్యార్థి లోకంకు తాతినేని దీపిక ఆదర్శంగా ఉండటం పట్ల జిల్లా వాసులు అభినందనలు తెలుపుతున్నారు. ప్రజలందరికి న్యాయం చేరువచేయాలనే ఆమె లక్ష్యం ఖచ్చితంగా నెరవేరాలని అందరూ కోరుకుంటున్నారు.

# ప్రపంచ భాషలలో తెలుగు భాషదే అగ్రస్థానం

## జాతీయ రచయిత కళారత్న విహారి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్ర సారస్వత సమితి, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది పురస్కరించుకుని 'తెలుగు పద్యం పాట కవిత.. చదువుదాం విందాం ఆస్వాదిద్దాం' అనే సాహిత్య కార్యక్రమం మచిలీపట్నం బాలాజీ విద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర సారస్వత సమితి వ్యవస్థాపకులలో ఒకరు అయిన నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళారత్న అవార్డు గ్రహీత జాతీయ రచయిత విహారి మాట్లడుతూ ఎన్నో అంశాలలో ప్రపంచ భాషలలో తెలుగు భాషదే అగ్రస్థానం అన్నారు. ఆంధ్ర సారస్వత సమితి పుట్టుపూర్వోత్తరాలను సమితి భాషకు చేసిన సేవలను సభ్యులకు తెలియజేశారు. ఆత్మీయులను కలుసుకోవడం, ముచ్చటించటం జాతీయస్థాయి వేదికలలో మాట్లాడినప్పుడు వచ్చే ఆనందం కన్నా మిన్నయని అన్నారు. అతి చిన్న స్థాయి నుంచి ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని నిలబడి సారస్వతానికి 60 సం.లుగా సేవలందిస్తున్న ఆంధ్ర సారస్వత సమితి అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థయని తెలియజేశారు. ఆంధ్ర సారస్వత సమితి అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ అధ్యక్షతన, ప్రముఖ న్యాయవాది సాహితీమిత్రులు అధ్యక్షులు ఆంధ్ర సారస్వత సమితి ఉపాధ్యక్షులు అయిన లంకిశెట్టి బాలాజీ నిర్వహణ సారధ్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమ తొలి పలుకులలో అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నగా అనుకున్న నేటి సభ ఉన్నతమైన సభగా చాలా బరువైన సభగా మారిందని ముగ్గురు కళారత్న పురస్కార గ్రహీతలు ఈ కార్యక్రమానికి రావడం మా రెండు సంస్థలకు అత్యంత ఆనందాన్నిచ్చిందన్నారు. సభా నిర్వహణ సారథ్యం వహించిన లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 50 సం.ల క్రితం ఆంధ్ర సారస్వత సమితికి అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసిన విహారి, గుత్తికొండ సుబ్బారావులిరువురికీ ఒకేసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి హంస కళారత్న అవార్డు రావడం వీరిద్దరూ గురు శిష్యులు కావడం వీరికి ముందే వీరి శిష్యుడు ప్రపంచ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత డాక్టర్ జీవీ పూర్ణచంద్ కి 2017 లోనే హంస కళారత్న అవార్డు రావడం పూర్ణచందు కూడా మన ఈ కార్యక్రమానికి హాజరవ్వడం ఎంతో విశేషం అన్నారు. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు పైడిపాటి రామదేవ్ సభను ఉద్దేశించి చిరు సందేశం ఇస్తూ తెలుగు భాష యొక్క ప్రత్యేకతలను తెలియజేశారు. సమాఖ్య యొక్క తెలుగు పుస్తక సంకలనాన్ని 2012 ప్రపంచ తెలుగు మహాసభల్లో పంచినవైనాన్ని సభ్యులకు వివరించారు. తెలుగు అనే ఈ చిరు పుస్తకం ఎప్పటికి ఐదు సార్లు ముద్రించి తెలుగు భాషాభిమానులకు కానుకగా ఇవ్వటం జరిగిందన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జి.వి పూర్ణచంద్ మాట్లాడుతూ



వారికి గురువులైన విహారి, గుత్తికొండ సుబ్బారావుల జీవన రేఖలను వారు పడిన కష్టసుఖాలను, గౌరవాలను అన్నింటినీ సభ్యులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఎంత పెద్ద గ్రంథాలలో అయినా ఎక్కడన్నా ఒకటి రెండు చోట్ల పద చిత్రాల పద్యాలు ఉంటాయని అటువంటిది పూర్తి రామాయణం పద చిత్రాలతో పదచిత్ర రామాయణం రచించడం ఒక విహారికే సాధ్యపడిందని, బితన రచనలు పక్కనపెట్టి రాష్ట్రంలో, దేశంలో తెలుగులో ఎక్కడ పుస్తకం అచ్చుయినా అది తనదేనని సంబరపడిపోయే మహనీయుడు గుత్తికొండ సుబ్బారావు అని సభ్యులకు తెలియజేశారు. ప్రముఖ విద్యావేత్త దిట్టకవి వెంకటేశ్వరరావు కళారత్న పురస్కార గ్రహీతలను సభా నిర్వాహకులను తెలుగు పుస్తకంలోని పద్యాలను గానం చేసి సభ్యులను అలరించిన తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య సహాధ్యక్షులు ప్రముఖ హరికథా భాగవతార్ మడమల రాంబాబుని అభినందించారు. సాహిత్య రంగంలో మచిలీపట్నం అందే అగ్రస్థానం అని ఎందరో కవులు రచయితలు మచిలీపట్నం నుండి జాతీయస్థాయికి ఏదిగారన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హంస బి కళారత్న పురస్కార గ్రహీత గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ పురస్కారం అందుకున్న తర్వాత తాను హాజరైన తొలిసభయిదియని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలకు యువత హాజరయ్యేలా చూడాలని సంస్కృతిని అందిపుచ్చుకునే, అభివృద్ధి చేసే తరం రావాలని ఆకాంక్షించారు. 50 సంవత్సరాల క్రితం విహారి అధ్యక్షుడిగా ఉండగా తాను కార్యదర్శిగా నిర్వహించిన కార్యక్రమాలను జ్ఞాపకం చేసుకుంటూ నేను కళారత్న పొందటం కాదు గురువుగారైన విహారితో కలిసి కళారత్న పొందటం మహదానందంగా ఉందన్నారు. యువకవి డి శ్రీహరి, డా.ఓలేటి ఉమా సరస్వతి, కారుమూరి రాజేంద్రప్రసాద్, మేడిశెట్టి యోగేశ్వరరావు, గురజాడ రాజరాజేశ్వరి తదితరులు తెలుగుపై స్వీయ కవితలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో త్రిమూర్తులుగా భాసిల్లిన కళారత్న పురస్కార గ్రహీతలను, కార్యక్రమంలో సందేశముల మధ్య మధ్యలో తన గానంతో అలరించిన మడమల రాంబాబుని ఇరు సంస్థలూ ఘనంగా సత్కరించాయి. కవులకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఆంధ్ర సారస్వత సమితి కార్యదర్శి అప్పినేడి పోతురాజు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు కరెడ్ల సుశీల, వై ఎన్ వి సురేష్ బాబు, లంక రాజేష్, వెనిగళ్ళ మహేశ్వరరావు, ఉమ్మిటి విద్యాధర్, శివాజీ గణేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



## ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మకి కృతజ్ఞతలు తెలిపిన కవులూరు గ్రామ ముస్లిం సోదరులు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కవులూరు గ్రామంలో ముస్లిం సోదరులు సూచన మేరకు ఈద్గా అభివృద్ధి చేపట్టాలని కోరగా మండ పరిషత్ నిధుల నుండి రూ.4 లక్షలతో అభివృద్ధి చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మని ప్రత్యేకంగా ఆహ్వానించి ధన్యవదములు తెలిపిన ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ గ,సర్పంచ్ కొండా మరియమ్మ, ఎంపీటీసీ సభ్యులు మధు బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సాంబశివరావు, బెజవాడ వీరయ్య, ఈలప్రోలు శ్రీనివాస రావు, మాజీ కో ఆప్షన్ ముస్తఫా, వెంకటేశ్వరవు, చెరుకూరి శ్రీనివాస్, మల్లికార్జున రావు, గఫూర్,షేక్ సర్దార్, ఈబాధుల్లా, అన్సారీ, జాంగిర్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన ఇంచార్జ్ ఆర్కే

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ వాసవి భవన్ వద్ద జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ వడ్డీ చిరంజీవి కుమార్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బండి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా



బండి రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు అన్నపూర్ణాదేవిగా ప్రసిద్ధి గాంచిన, మహనీయురాలు డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచకమని అన్నారు.

డొక్కా సీతమ్మ అడిగిన వారికి లేదనకుండా నిత్య అన్నదానం చేస్తూ అన్నపూర్ణా దేవిగా విశ్వ వ్యాప్తంగా కీర్తి పొందారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టి ప్రభుత్వం తగిన రీతిలో గౌర వించిందని అన్నారు స్వచ్ఛంద సంస్థలు మానవతా వాదులు రహదారుల వెంట యాణికులకు, పాదచారులకు, వాహనదారులకు తాగునీరు అందుబాటు కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి త్రాగునీరును అందుబాటులో ఉంచాలని తెలిపారు వేసవిని దృష్టిలో పెట్టుకుని పశు పక్షాదులకు నీటిని అందించి కాపాడుకోవాలని రానున్న వేసవి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వృద్ధులు చిన్న పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డంరాజు, వంపుగడవల చౌదరి, పినిశెట్టి వేణు, ఉడుముల బుజ్జి, పినిశెట్టి కుమారి, తోట రాజేష్, ఊచ చంటి, బండి కరుణాకర్, రామినాయుడు దేవనూరివీరబాబు, ఎరువ శ్రీనివాస్, మోకా రవి,గణేశన్ రామారావు, వడ్డీ నాగేంద్రబాబు, సాతులూరి నాంచారయ్య, యాదర శ్రీనివాస్, లగని సుబ్బారావు, మంత్రి పృధ్వీ, కొల్వే పల్లి గణేశ్, జనసేన బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**మొవ్వ (మార్చి 31) మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అయ్యంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన నాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ఎమ్మెల్యే కుమార్ రాజా కోరారు. ఈ సందర్భంగా జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలి



**మొవ్వ (మార్చి 31) మేజర్ న్యూస్ :** ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుదించాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కూచిపూడి లో ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ఫ్యాప్టో నేతలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతోకాలంగా ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా మిగిలాయని ప్రభుత్వాలు మారిన ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ అధినేతలు దృష్టి సారించలేదని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ అంబటిపూడి సుబ్రహ్మణ్యం అన్నారు. ఏప్రిల్ రెండో తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో వ్యాప్తో నేతలు ఎం.రవీంద్రబాబు ఫ్యాప్టో నేతలు ఎం.రవీంద్రబాబు ఎం.శ్రీనివాసరావు బీ.మాణిక్యాలరావు కే.ఎన్ సోమేశ్వరమ్మ, ఏ.సురేష్, ఎం.శ్రీధర్, ఆర్.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎన్ నెహ్రూ, ఈవిరామారావు, పి.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్ళకు సెలవు దినాల్లో స్పెషల్ డ్రైవ్



### పర్యవేక్షించిన గుడివాడ డీఎల్పీఓ సంపత్ కుమార్

### కార్యదర్శి నరసిహారావు, సిబ్బందికి ప్రశంసలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నూరు శాతం ఇంటి పన్ను వసూలులో భాగంగా సెలవు దినాల్లో సైతం గుడ్లవల్లేరు పంచాయతీ ఇంటిపన్నులు వసూళ్లు చేస్తున్నారు. ఆదివారం, సోమవారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు నేతృత్వంలో సిబ్బంది ఇంటిపన్నులు వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి నరసింహారావు మాట్లాడుతూ ఇప్పటివరకు 70 శాతం ఇంటి పన్ను వసూలు చేసినప్పటికీ, నూరు శాతం ఇంటి, దుకాణాల పన్నులు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో ఉగాది, రంజాన్ పండుగలు సెలవు దినాల్లో పన్నుల వసూళ్ళకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పన్నుల వసూళ్లు కార్యక్రమంను సోమవారం గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి సంపత్ కుమార్ పర్యవేక్షించి, కార్యదర్శి నరసింహారావును, సిబ్బందిని అభినందించారు. అనంతరం నూతన సొబగులు దిద్దుకుంటున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను డిఎల్పిఓ సందర్శించారు. పంచాయతీ సిబ్బంది, శ్రీనివాసరావు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## అర్జున్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు లోని చాట్లవానిపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల పెద్ద అర్జున్ తల్లి మరణించగా స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా యాక్టివిటీ కార్యదర్శిగా బొంతా



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామానికి చెందిన బొంత సాంబశివరావును ఎన్టీఆర్ జిల్లా యాక్టివిటీ కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు రాగా సాంబశివరావు రంజాన్ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి జోగి రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జోగి రమేష్ స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించారు. బొంత సాంబశివరావు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తమ నాయకులతో కలిసి ఉద్యమిస్తానని ఆయన తెలిపారు.

## కోడిపందాల శిబిరంపై దాడి



**పామర్రు మార్చి 31 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామ శివారులలో కోడిపందాలు వేస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసినట్లు పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ దాడిలో పలువురు పారిపోగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రెండు కోడిపుంజులు, 10 మోటార్ సైకిళ్ళు, 1200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం



**గుడివాడ, మేజర్ న్యూస్:** బైక్ పై వెళున్న వ్యక్తిని లారీ ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదర్శ నగర్ శివారు తట్టివర్రు రోడ్డులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలుకొండ నుండి తట్టివర్రు గోడౌన్ కు వెళ్తున్న ఏపీ 39ఎక్స్ 7484 నెంబర్ గల 10 టైర్ల పీడీఎస్ రైస్ లారీ, తట్టివర్రు వైపు నుండి వస్తున్న పట్టణంలోని పాటిమీదకు చెందిన చల్లా పాండురంగరావు(చిన్ననాటు) అనే వ్యక్తిని ఎదురుగా ఢీకొనడంతో తలకు బలమైన గాయమై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించే నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు 2టౌన్ సి.ఐ చిన్ని నాగప్రసాద్ తెలిపారు.



# సహ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మధ్య పదవి విరమణ మహోత్సవం





**కంచికచర్ల మార్చి 31 మేజర్ న్యూస్ :** ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని ఎడి జి శ్రీనివాసులు పేర్కొన్నారు. కంచికచర్ల కేంద్ర అగ్ని మాపక అధికారిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న సిద్దినేని ఉమామహేశ్వరరావు సోమవారం నాడు కంచికచర్ల ఫైర్ స్టేషన్‌లో పదవి విరమణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో క్రమ శిక్షణ తో అందరిని కలుపుకుంటు నిబద్ధత కలిగిన ఉద్యోగిగా వారు చేపట్టిన పదవికి వన్నె చేకూర్చారన్నారు. సహ ఉద్యోగుల,ఉన్నత అధికారుల మన్నలను పొంది కృష్ణ జిల్లా కలెక్టర్ చే ప్రశంసాపత్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే సేవా పథక గ్రహీత అని కొనియాడారు.

గత 37 సంవత్సరాలుగా అంకుటిత దీక్షతో బాధ్యతతో, అనేక పదవులను అలంకరించి విశిష్ట సేవలందించి సోమవారం నాడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్దినేని ఉమామహేశ్వరరావు 37 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను ఒకసారి గుర్తు చేశారు. కంచికచర్ల అగ్ని మాపక కేంద్రంలో అగ్ని మాపక బండి రిపేర్ వస్తే దానిని తన సొంత నిధులతో పనులు చేయించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులు,తన సహోద్యోగులు మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలియజేశారు. అనంతరం సిద్దినేని ఉమామహేశ్వరరావు దంపతులను వారి కుటుంబ సభ్యులు, రిటైర్మెంట్ అయిన సహ ఉద్యోగులు, ఉన్నత అధికారులు, సహోద్యోగులు తదితరులు వారికి శాలువా కప్పి పూలగుచ్చం ఇచ్చి సన్మానం చేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి జి శ్రీనివాసులు, డిఎఫ్ఒ ఎవి శంకర్రావు,ఎడిఎఫ్ఓ వినయ్ కుమార్,, రిటైర్డు ఎస్ ఎఫ్ లు,రిటైర్డు సభ్యులు కంచికచర్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్‌తో కలిసి పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అచ్చుతాపురం అనకాపల్లి నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, అచ్చుతాపురం కూడలిలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్ తో కలిసి రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు.సుమారు రూ.243కోట్లతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రోజు చేసిన శంకుస్థాపనలే నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై రాజు





**కంచికచర్ల మార్చి 31 మేజర్ న్యూస్ :** రంజాన్ పండగ పురస్కరించుకొని సోమవారం ముస్లిం సోదరులందరికీ ఎస్సై బోనగిరి రాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముగించుకొని, ప్రతి ఒక్కరికి సన్మార్గాన్ని చూపించి, దేవుని యందు భక్తి విశ్వాసాలను పెంచే రంజాన్ పవిత్ర పర్వదినం అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణపై యువతకు ఎస్ఐ సూచనలు



**పామర్రు మార్చి 31 మేజర్ న్యూస్ :** డ్రగ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పామర్రు ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ చేశారు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన పామర్రు ఆర్ హెచ్ నగర్ లో యువతకు సోమవారం సాయంత్రం ఆయన అవగాహన కల్పించారు. డ్రగ్స్ నియంత్రణ, అలాగే వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన యువతకు సూచించారు.

## ధర్మ పరిరక్షణలో భాగంగా విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ చేసే, కృషి అభినందనీయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధర్మ పరిరక్షణలో భాగంగా విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ చేసే కృషి అభినందనీయమని మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు అన్నారు. సోమవారం విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ వైదిక ధర్మ ప్రవర్ధక సంఘం మచిలీపట్నం ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరం అయిన విశ్వా వసు నామ సంవత్సర నూతన క్యాలెండర్ ను మాజీ ఎంపీ, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ.విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ప్రతి సంవత్సరము తెలుగు వారి సాంప్రదాయము లు,మర్చిపోకుండా తెలుగు మాసములు తెలిసే విధంగా, దేవాలయముల అభివృద్ధికి కృషి చేసే విధంగా వైదిక ధర్మ ప్రవర్ధక సంఘం ఆధ్వర్యంలో తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేస్తూ క్యాలెండర్ వేసి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పాత దేవాలయాలను పునరుద్ధరించే కార్యక్రమాలలో భాగంగా కూడా విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ చేసే కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలి



**పామర్రు మార్చి 31 మేజర్ న్యూస్ :** మహిళలపై జరుగుతున్న నేరాలను అదుపు చేసేందుకు ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను వినియోగించుకోవాలని పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సాయంత్రం పామర్రు సెంటర్లో మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను తమ ఫోన్ లో నమోదు చేసుకోవడంతో పాటు ఎటువంటి సంఘటన జరిగినా వెంటనే 112 నెంబర్ కు కాల్ చేసి రక్షణ పొందాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని మహిళలు ఇతరులకు కూడా తెలియపరచి చైతన్య పరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పారితోషకం అందుకున్న వి.రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఉత్తమ కవిగా వక్కలంక రామకృష్ణను కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళనారాయణ రావు, తదితరులు సన్మానించి ప్రశంసా పత్రం, జ్ఞాపిక పారితోషకం అందిస్తున్నారు.

# జిల్ జిల్ సోడా... ఆంధ్ర సోడా



గత 30 ఏళ్లుగా సోడాలు పట్టి బండిపై అమ్ముతున్నాము. అప్పట్లో ఒక సోడా ఖరీదు 25 పైసలు ఉండేది. ఇప్పుడు ఐదు రూపాయలకి అమ్ముతున్నామని,అదే నిమ్మకాయ సోడా అయితే ఇరవై రూపాయలు తీసుకుంటున్నాం అయినా వ్యాపారం అంతంత మాత్రమే ఉంటుంది. గోలీ సోడాతో పాటు నిమ్మకాయ సోడా, సుగంధ పాలు తో కలిపిన సోడా నీటిని కూడా అమ్ముతుంటాము వేసవిలో సుగంధ, నిమ్మ సోడాలకు గిరాకీ బాగుంటుంది.

**వెంకటేశ్వరరావు, అవనిగడ్డ**

(మొదటిపేజీ తరువాయి)

పదమటకు వాలే వేళ.. సోడా బండి గంట శబ్దం, ఆ వెనకనే ..స్స్‌స్స్ మంటూ పొంగే నీటి ధ్వని.. ఉన్న ట్టుండి అందరికీ తెగ దాహం వేసేది. నాకూ, నాక్కూడా.. ఒకటీ, ఇంకొకటీ .. అంటూ మొత్తం అందరూ ఆ బండి లోంచి సోడాకాయలు తెప్పించుకోవడం.. కొట్టించుకో వడం మామూలే. వాటిల్లోనూ రకాలకి కొదవ లేదు. మామూలుదని ఒకరూ, తియ్యసోడా అని ఇంకొకరూ, నిమ్మకాయ సోడానే కావాలనేవాళ్లు మరొకరు. మొత్తంగా అది సోడా సమయం.

వానల్లో సోడా బండబ్బాయికి డిమాండ్ ఉండేది కాదనుకుంటే పొరబాటే. అదేంటోగానీ ఉన్నట్టుండి ఇంట్లోని పిల్లలందరికీ ఒకటే కడుపులో నొప్పి. పొట్ట పట్టుకుని మెలితిరిగిపోయేవారు. దాంతో ఇంట్లో ఎవరుంటే వాళ్లు వెంటనే ఊళ్లోని సోడా అబ్బాయికి కబురంపడం, సోడా తెప్పించడం, కొట్టించడం, తాగించడం నిమిషాల్లో జరిగిపోయేది. ఎంత తొందరగా వచ్చిందో అంత తొందరగానే ఆ నొప్పి హుష్‌కాకి. పెద్ద వాళ్లకయితే.. పొట్టలోనుంచి అదేపనిగా తేన్పులు పుట్టు కొచ్చేస్తాయ్. 'ఒరే అబ్బాయ్.. పనిలోపనిగా నాకూ ఒకటి కొట్టరా.. ఏంటో పొద్దుటినుంచీ తిన్నది అరగనేలేదు' అం టూ చేయి చాపుతారు. గోలీసీసాలోని ఆ సోడానీళ్ల మీద మంచంలోని బామ్మలకీ తాతయ్యలకీ ఎంత మమకార మో. ప్రతి ఇంటా వారానికి రెండుమూడు సార్లయినా ఈ సోడా డ్రామా బ్రహ్మాండంగా రక్తి కడుతుండేది. పల్లెల్లోనే కాదు, పట్టణాల్లోనూ అడుగడుగునా సోడా దుకాణాలే. వాటిల్లో కలర్‌సోడాలు మరీ స్పెషల్.

**తియ్యని జ్ఞాపకం..!**

పిల్లలకి మాత్రం గోలీసోడా సరదా ఓ పట్టాన తీరేది కాదు. స్కూలు ఇంటర్వెల్లో పావలానో అర్ధరూపాయో పట్టుకుని గేటుపక్కనే ఉన్న బడ్డీకొట్టుకి పరుగెత్తి అందులోని రంగుల గోలీని కళ్లార్పకుండా చూస్తూ దాన్ని తాగడానికి పడే తిప్పలు అన్నీ ఇన్నీ కావు. రబ్బరు కార్కు తో సోడా కొట్టగానే గోలీ లోపలికి వెళ్లినప్పుడు వచ్చే ఆ శబ్దానికి కళ్లనిండా ఆశ్చర్యమే. ఆ గోలీని ఎలాగైనా బయటకు తీయాలనే అలుపెరగని ప్రయత్నం ఎప్పటికీ తీరని ఆశే. అలాగే బాటిల్‌కి ఒక పక్క రెండు నొక్కులు ఉంటాయనీ వాటినే కళ్లు అంటారనీ ఆ వైపుకి వంపితేనే సోడాబుడ్డిలోని నీళ్లు గొంతులోకి సాఫీగా వస్తాయనీ తెలియని పసితనంలో అది పట్టుకోవడం కుదరక గోలీ అడ్డుపడి తాగడానికి ఇబ్బందిపడటం ఎందరికో అనుభ వమే. తరవాత దాన్ని ఏ కోణంలో ఎత్తి పట్టుకోవాలో తెలుసుకున్నప్పుడు ఏదో పెద్దవాళ్లయిపోయి, అన్నీ తెలిసిపోయిన భావన. మొత్తమ్మీద గోలీసోడా తాగడం.. ఓ తియ్యని జ్ఞాపకం.

## కనుమరుగవుతున్న గోలీ సోడా

**రకరకాల రుచుల్లో..!**

అందరూ ఎంతో ఇష్టంగా తాగే ఆ సోడా కాలక్రమంలో తన ప్రాభవాన్ని కోల్పోయింది. మన దగ్గర మరీనూ. దు కాణాలతోబాటు కొన్ని హోటళ్లు, క్లబ్బులూ కాలేజీలకీ కూడా ఈ సోడాలను సరఫరా చేస్తున్నారు. దాంతో అందరి దృష్టీ మళ్లీ సోడావైపు మళ్ళుతోంది. చేస్తున్నారు. మధ్యప్రాచ్య దేశీయులకీ గోలీసోడా ఫేవరెట్ డ్రింకే.

**సోడాలో గోలీ ఎందుకు.**

గోలీసోడాలో ఉండేది కార్బొనేటెడ్ నీళ్లే. మొదటగా 1767లో జోసెఫ్ ప్రీస్ట్‌లే అనే శాస్త్రవేత్త, కార్బన్‌డయా క్సైడ్‌ను నీటిలోకి పంపి, స్నేహితులకి ఇస్తే, ఆ రుచి నచ్చ దంతో అందులో పండ్ల ఫ్లేవర్లూ, చక్కెరలూ కలిపి సాఫ్ట్ డ్రింక్స్ తయారుచేయడం ప్రారంభించారు. అందుకే సోడా కూడా ఓ సాఫ్ట్‌డ్రింకే. మొదట్లో సోడా నీళ్లని సాదా బాటిల్స్‌లోనే నింపేవారు. అయితే మూత బిగించేటప్పు డూ తీసేటప్పుడూ గ్యాస్ పోయేది. అలా పోకుండా ఉండేదుకు రూపొందినదే ఇప్పుడు మనం చూస్తోన్న కాడ్ నెక్ బాటిల్. 1872లో హిరమ్ కాడ్ అనే బ్రిటిష్ ఇంజినీర్ దీన్ని తయారుచేశాడు. ఈ బాటిల్ మందంగా ఉంటుంది. 'సోడాబుడ్డి కళ్లద్దాలు..' అనేమాట అలా వచ్చినదే. గోలీసోడా కూడా బ్రిటిషర్ల వెనకే మనదేశం లోకి వచ్చింది. వాళ్లు వెళ్లిపోయారు. కానీ మనదేశంలో వీధికో వీధికో సోడా కొట్టు వెలిసింది. మొదట్లో సోడాసీసాలనూ ఇంగ్లాండ్ నుంచే తెప్పించుకునేవారు.

క్రమంగా మనదగ్గరే తయారుచేయడం మొదలైంది. ఉత్తరప్రదేశ్‌లోని సాస్నిలో ఖండేల్‌వాల్ గ్లాస్ వర్క్స్ ఈ సోడాసీసాలను భారీయెత్తున తయారుచేస్తోంది. వీటిని ముందుగా నీటితో నింపి, ఆపై గ్యాస్‌తో నింపి, గోలీతో సీల్ చేస్తారు. దాంతో గ్యాస్ బయటకు పోకుండా ఉంటుంది. తాగేటపుడు మధ్యలో సీసాని దించినా గోలీ సీసా మెడ దగ్గరే ఉండి గ్యాస్ ఒకేసారి బయటకు పోకుం డా ఉంటుంది. తరవాత్తరవాత ఈ గ్యాస్ నీటిని నేరుగా గ్లాసుల్లోకి నింపి ఇచ్చే సోడా ఫౌంటెయిన్లూ వచ్చాయి. అజీర్తి, వికారం, తలనొప్పి వంటి వాటికి ఇది మంచి మందు అనే నమ్మకం కారణంగా వీటిని తాగడం బాగా పెరిగింది. సోడానీళ్లని ఇంట్లోనే చేసుకునే మెషీన్లూ వచ్చా యి. అందుకే సోడా అంటే ఇప్పుడు కేవలం గోలీసో డాగానే కాదు, సాదా బాటిళ్లలో అనేక రుచుల్లోనూ అలరిస్తోంది. ఐస్‌క్రీమ్‌ను కలిపి తాగుతున్నారు.ఏది ఏమయినా గ్యాస్‌తో కలగలిసి గోలీసీసాలోని నీళ్లు గొంతులోకి దిగుతుంటే కలిగే అనుభూతే వేరు. అందుకే గోలీసోడా.. ఓ గమ్మత్తైన ఎవర్‌గ్రీన్ పానీయం..!

**చింతలపూడి కోటేశ్వరరావు , అవనిగడ్డ**



తన 13వ ఏటనే సోడా లు అమ్మటం మొదలు పెట్టానని అప్పుడు ఒక సోడా ఖరీదు మూడు పైసలు అంటే అర్థణా ఉండేదని ఇప్పుడు ఐదు రూపాయలకు అమ్ముతు న్నాని కొన్ని చోట్ల పది రూపాయలు కూడా తీసు కుంటున్నారని చెప్పారు. అప్పట్లో విడిగా రెండు సోడాలు చేతిలో పట్టుకుని బస్సుల వద్ద అమ్ముకునే వాడినని, 73 ఏళ్ల వయసు వచ్చినా ఇప్పటికీ అదే సోడా బండిని వీదుల్లో తోసుకుంటూ వెళ్లి సోడాల అమ్ముతు న్నానని చెప్పాడు. కంపెనీ డ్రింకుల ప్రభావంతో సోడాల వ్యాపారం అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ బ్రతుకు తెరువు కోసం ఇదే వృత్తిని కొనసాగిస్తున్నానని తెలిపాడు.

**బెల్లపు నాగ దొరసాని, అవనిగడ్డ**





నా చిన్నతనం నుండి గోలీ సోడాలు పట్టి అమ్ముకోవడం నా వృత్తి. అదే మా జీవనాధారం. ఆ దాయం అంతంత మాత్రమే ఉన్న ప్పటికీ భార్యా భర్తలు ఇద్దరం ఇదే వృత్తిని కొన సాగిస్తున్నాము. కంపెనీ కూల్ డ్రింక్స్ ఎన్ని వచ్చినప్పటికీ గోలీ సోడా కోసమే మా బండి వద్దకు వచ్చి తాగి వెళ్లేవాళ్లు ఇప్పటికీ ఉన్నారు. గతంలో వీధుల వెంట సోడా బండిని తోసుకుంటూ వెళ్లి వెళ్ళవద్ద సోడాలను అమ్మేవాళ్ళం. ఇలా సోడాలు పట్టి అమ్మే వారి సంఖ్య ఇప్పుడు బాగా తగ్గిపోయింది.







## మెరుగైన చికిత్స కోసం ముంబైకి మాజీ మంత్రి కొడాలి నాని తరలింపు



గుడివాడ, మేజర్ న్యూస్ : గుండె సంబంధిత సమస్యతో బాధపడు తున్న మాజీ మంత్రి కొడాలి నానిని మెరుగైన చికిత్స నిమిత్తం ముం బైకి తరలించినట్టు ఆయన సన్నిహితులు తెలిపారు. గత 5 రోజు లుగా హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో కొడాలి నాని చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే. అయితే మెరుగైన చికిత్సకు ముంబాయి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యు లు నిర్ణయించడంతో ప్రత్యేక విమానంలో ఆయన్ని సోమవారం ముంబైకి తరలించినట్టు చెప్పారు.

## తంబళ్లపల్లి రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కౌన్సిల్



నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్ : న్యాయస్థానంలో నూతనంగా ఎన్నికైన న్యాయవా దుల బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్,కౌన్సిల్ సభ్యులు నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవిని నంది గామ పట్టణంలోని జనసేన పార్టీ ప్రధాన కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ యొక్క విధివిధానాలు వారికి నచ్చాయని, జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంటే వారికి ఎంతో అభిమానం అని, సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికి అందాలనే గొప్ప సంకల్పంతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, అటువంటి గొప్ప నాయకుల స్ఫూర్తితో రాబోవు తరాలకు మంచి నాయకులను ప్రజలకు చేరువయ్యేలా ఆయన చేస్తారని, మా అందరి కోరిక అని తెలియజేశారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణులకు న్యాయపరమైన ఎటువంటి సమస్యలు ఉన్నా సందేహాలు ఉన్నా మేము వారికి సహకరిస్తామని అది మా బాధ్యత అని తెలియపరిచారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం లో జనసేన పార్టీ శ్రేణులకు లీగల్ సెల్ అవసరం ఉందని, త్వరలో జనసేన పార్టీ కమిటీలు ఏర్పాటు చేశారు.

## మెరుగైన చికిత్స కోసం ముంబైకి మాజీ మంత్రి కొడాలి నాని తరలింపు



గుడివాడ, మేజర్ న్యూస్ : గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నానిని మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకి తరలించినట్టు ఆయన సన్నిహితులు తెలి పారు. గత 5 రోజులు గా హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో కొడాలి నాని చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే. అయితే మెరుగైన చికిత్సకు ముంబాయి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడంతో ప్రత్యేక విమానంలో ఆయన్ని సోమవారం ముంబైకి తరలించినట్టు చెప్పారు.

# పాడి రైతు పాలేటి నాగమణికి “గోపాలరక్ష”

### కృష్ణా మిల్క్ యూనియన్ రూ.లక్ష ఆర్థిక సహాయం

### పాడిరైతులకు 2024-25 3వ విడత బోనస్ 18 కోట్ల రూపాయలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మరణించిన పాడి రైతు కుటుంబానికి కృష్ణా మిల్క్ యూనియన్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. మండలంలోని వడ్లమన్నాడు లో సంఘ అధ్యక్షులు కొణతం కృష్ణ అధ్యక్షతన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన ”గోపాల రక్ష” పథకం క్రింద సంఘ పాల ఉత్పత్తిదారురాలైన పాలేటి నాగమణి కి రూ.1,00,000/- చెక్కును జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు 2024-25 సంవత్సరమునకు గాను మూడవ విడత బోనస్ గా డిసెంబర్ 2024 నుండి మార్చి 2025 మాసములకు గాను ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇచ్చుటకు పాలక వర్గము నిర్ణయము తీసుకోవడం పట్ల సంఘ పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కి, వారి పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ మిల్క్ గుడ్లవల్లేరు మేనేజర్ తోట సత్యనారాయణ, సూపర్వైజర్, పాడే రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లీం కుటుంబాలకు సరుకుల పంపిణీ





**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56 డివిజన్ లోని పాతరాజరాజేశ్వరి పేటలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులకు ఇంటింటికి సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని సెక్రటరీ నున్న కృష్ణ, కేదారేశ్వరపేట బీజేపీ మండల అధ్యక్షులు మాగులూరి లావిన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన సామాజిక బాధ్యతలు, తాత్కాలిక అవసరాలు, మనుషుల సంక్షేమం పట్ల చూపించే మానవత్వాన్ని చాటిచెప్పే గొప్ప అవకాశం ఇచ్చిందని వారు అన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు వారి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.మనందరి సహకారం, పరస్పర ప్రేమే సమాజంలో సత్సంస్థలను ప్రేరేపిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన మనసులను ఒకటిగా కలిపి, సహానుభూతి, సహాయం యొక్క పవిత్ర భావనను ప్రబలింపజేస్తాయి. రంజాన్ పండుగతో సంబంధించి, మన సమాజంలో విశ్వాసాలు, సంస్కృతులు, ఆత్మీయతకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో కీలకంగా మారిందని అన్నారు. ఇందుకోసం, మన ప్రియమైన నాయకులందరికీ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





### ఘనంగా భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్ : నందిగామ పట్టణంలో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అశోక్ నగర్ ఈద్గా వద్ద సామూహిక నమాజు నిర్వహించారు. సుమారు ఈ నమాజులో 6000 మంది పాల్గొన్నారు. మత గురువు సాధిక్ రజా రంజాన్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి,ప్రజలందరి కోసం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మసీదు ముత్తవల్లి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం మత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వేడుకగా రంజాన్ - నల్లబ్యాడ్జీల నిరసన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. కవుతరం, వేమవరం, అంగలూరు, సుబ్బి చెరువు, ఉల వల పూడి, పెంజెంద్ర, దోకిపర్రు, నాగవరం గ్రామాల్లోని మసీదుల వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా పేదలకు బహుమతులు అందచేసారు. ముస్లింల ఆస్తులకు భంగం కలిగే విధంగా కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రత్యేకంగా నిరసన వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయిక రంజాన్

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్:** దైవిక భావనలతో, ధార్మిక చింతనలతో గడుపుతూ... 30 రోజుల పాటు రోజా ఉప వాస దీక్షలు, నిత్యం నమాజుల తర్వాత సోమవారం ‘ఈద్- ఉల్-ఫితర్’ (రంజాన్) పండుగ ను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాం మతానికి మూలస్తంభాలన్నారు. ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారన్నారు. ప్రతి మతానికి ఓ మూలగ్రంథం ఉంటుంది. ఈ గ్రంథంలో మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోని ముస్లింలందరికి పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైనదన్నారు. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అని తెలిపారు.





### వైసీపీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామంలోని కొలువైయున్న శ్రీ గంగా భవాని అమ్మవారి 50వ వార్షిక జాతర మహోత్సవము పురస్కరించుకొని సోమవారం అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు బండే నాగరాజు, మాలే నరేష్, ఆధ్వర్యంలో సుమారు 4000 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెడ్పీటీసీ సభ్యులు యాధవరెడ్డి సత్యనారాయణ, మండల అధ్యక్షులు పరిసెమాధవరావు, మండల ఎస్సీ సెల్ వైసీపీ అద్యక్షులు వెన్నా ప్రసాద్, ఉపసర్పంచ్ ఇంకొల్లు మురళి కృష్ణ, ఎంపిటిసి సభ్యులు బడే గంగాధర్, పోతన నాగరాజు, బొప్పన సోమేశ్వర రావు, విశ్వనాధుని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### దేవుని పిలుపు శక్తి సంఘమునకు కోగంటి వితరణ



**జి.కొండూరు మేజర్ న్యూస్:** గడ్డమనుగు గ్రామానికి చెందిన దేవుని పిలుపు శక్తి సంఘం చర్చికి ప్రముఖ పారిశ్రామికవేత కోగంటి సత్యం చర్చి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.18వేలు చెక్కుని పాస్టర్ వై ప్రభాకర్ రావు వితరణ గాయించారు. ఈ చెక్కును టిడిపి సీనియర్ నాయకులు గరికపాటి జైపాల్. కోగంటి సత్యం ఫ్యాక్టరీ జనరల్ మేనేజర శ్రీనివాస్ ప్సాద్, సూరిబాబు బాబురావు వాసు రవి గడ్డ మనుగు గ్రామ పెద్దలు మధుసూదన్ రావు, మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా ఈ చెక్కును పాస్టర్ వై.ప్రభాకరావుకి అందించడం జరిగింది. దేవుని పిలుపు శక్తి సంఘం పెద్దల వినతి మేరకు ఈ చెక్కును వితరణగా అందజేసినట్లు వై శ్రీనివాస్ తెలిపారు.

## త్యాగానికి ప్రతీక రంజాన్

### జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంచార్జి అక్కల గాంధీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ అన్నారు.రంజాన్ సందర్బంగా ముస్లీమ్ సోదరలు ఈద్గా పవిత్ర ప్రాంగణానికి కొండపల్లి ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సుమారు 1000 మంది ముస్లీమ్ సోదరులను ఈద్గాలో కలిసి మిఠాయి తినిపించి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన గాంధీ. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా నాయకురాలు చింతల లక్ష్మి, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాని, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, రాగాల నాని, అడపా శివ, కృష్ణారావు, వీరమహిళలు అనిత, రమ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల ‘సూర్య’ మహాయజ్ఞంలో ‘సూర్య’ అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన ‘సూర్య’ కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999